తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
18 ఆగస్టు 2025
Follow :




# బస్టాండ్ అభివృద్ధి హామీలు ఎటు పాయె..?

## బస్టాండ్ ప్రాంగణంలో నాటు వేసి నిరసన

**గూడూరు, ఆగస్టు 17 (జనంసాక్షి) :** గతంలో గూడూరు బస్టాండ్ ను అభివృద్ధి చేస్తామని ప్రజాప్రతినిధులు మంత్రుల ద్వారా ఇచ్చిన హామీలన్ని ఎటు పాయే అని ఎం సిపిఐ(యు)పార్టీ మహబూబాబాద్ జిల్లా సహా కార్యదర్శి నూకల ఉపేందర్ అన్నారు. గూడూరు మండల కేంద్రంలో జాతీయ రహదారి వెంబడి ఉన్న ఆర్టీసీ ప్రాంగణంలో ఆదివారం స్థానిక నాయకులతో కలసి బురదలో నాటు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఉపేందర్ మాట్లాడుతూ.. ఇటీవల కురిసిన వర్షాలకు బస్టాండ్ ప్రాంగణం మొత్తం బురదమయం కావడంతో నిత్యం భద్రాచలం, హైదరాబాద్, వరంగల్, మంచిర్యాల, కరీంనగర్, భూపాలపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్సు ఎక్కాలంటే చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు, పురుషులు బస్సు ఎక్కలేని దయానియమైన స్థితిలో బస్టాండ్ ఉందని అన్నారు.

ఇట్టి విషయంపై గతంలో అనేక పత్రికలు,మీడియా,సంస్థలు కథనాలు ప్రచురించడం జరిగిందని, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు బస్టాండ్ అభివృద్ధి కొరకు ప్రజాప్రతినిధులు మంత్రుల ద్వారా సిసి మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారాని, కానీ నేటి వరకు సిసి ఏర్పాటు చేయకపోవడం వలన బస్టాండ్ ప్రాంగణంలో మొత్తం బురద ఉండటంతో ప్రయాణికులు నడవలేని పరిస్థితి ఏర్పడి బస్టాండ్ దారుణంగా తయారైందని,నిత్యం ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు,స్పందించి గూడూరు బస్టాండ్ ప్రాంగణంలో సీసీ ఏర్పాటు చేసి, ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఈసం రామయ్య,కటకం బుచ్చిరామయ్య, గుండగాని సత్తయ్య, రమేష్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

## బీజేపీ రంగారెడ్డి అర్బన్ జిల్లా కార్యదర్శిగా కళ్యాణి దుర్గాప్రసాద్ నియామకం

**కూకట్‌పల్లి, ఆగష్టు 17(జనంసాక్షి):**



భారతీయ జనతా పార్టీ శేరిలింగం పల్లి నియోజకవర్గానికి చెందిన సీని యర్ నాయకుడు కళ్యాణి దుర్గా ప్రసాద్ రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపీ కార్యదర్శిగా నియమితుల య్యారు. పార్టీకి కట్టుబడి ఎన్నో ఏళు గా వివిధ స్థాయిల్లో సేవలందిస్తున్న ఆయనను ఈ కీలక పదవికి నియమించడం పట్ల కార్యకర్తలు, అభిమానులు సంతోషం వ్యక్తం చేశారు. కళ్యాణి దుర్గాప్రసాద్ గత మూడు దశాబ్దాలుగా శేరిలింగంపల్లి పరిధిలో పార్టీ బలపరిచేందుకు కృషి చేస్తూ, స్థానిక ప్రజల సమస్యలను ఎత్తిచూపుతూ ప్రజలకు చేరువయ్యారు. పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ, అనేక పోరాటాల్లో ముందుండి నడిపిన ఆయనకు జిల్లా స్థాయిలో బాధ్యతలు అప్పగించడాన్ని పార్టీ శ్రేణులు సహజమైన పరిణామంగా అభివర్ణిస్తున్నాయి. ఈ సందర్భంగా దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, పార్టీ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. జిల్లా వ్యాప్తంగా పార్టీని మరింత బలోపేతం చేయడమే నా ప్రధాన ధ్యేయం. కార్యకర్తలను అందరిని ఒకే వేదికపైకి తీసుకువచ్చి, రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేస్తాను అని స్పష్టం చేశారు. జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన దుర్గాప్రసాద్‌ను స్థానిక నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు మర్యాద పూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి ఆయన అనుభవం, నిబద్ధత మరింత ఉపయోగ పడుతుందని నేతలు నమ్మకం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ రాష్ట్ర వ్యాప్తంగా తమ శక్తి విస్తరించేందుకు దుర్గాప్రసాద్ వంటి అంకితభావం కలిగిన నాయకులు బలంగా కృషి చేయడం పార్టీకి పెద్ద ప్లస్ పాయింట్‌గా భావిస్తున్నారు.




## అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత కేసు నమోదు

### ఎస్సై బాల వెంకట రమణ

**బొంరాస్ పేట,ఆగస్టు 17 (జనంసాక్షి):** మండల పరిధిలోని మహంతిపూర్ గ్రామంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను ఆదివారం పట్టుకోవడం జరిగిందని ఎస్సై బాల వెంకట రమణ తెలిపారు.ఎలాంటి అనుమతులు లేకుండా తరలిస్తున్న మహంతిపూర్ గ్రామానికి చెందిన అంజిలయ్య,శ్రీకాంత్ లపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.



## పరిగిలో వీధి కుక్కల స్వైర విహారం





**పరిగి ఆగస్టు 17 జనం సాక్షి :** వికారాబాద్ జిల్లా పరిగిలో వీధి కుక్కల స్వైరవిహారం చేశాయి పరిగి మునిసిపల్ పరిధిలోనిఖాన్ కాలనీ,మార్కెట్ యార్డులో 9 మందిపై వీధి కుక్కలు దాడి చేశాయి.పాదాలు,పిక్కలను పట్టి ఇష్టానుసారంగా కరిచాయి. క్షతగాత్రులను పరిగి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసుకోగా కుక్క కాటుకు అవసరమైన మందు లేకపోవడంతో బాధితులంతా తాండూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళిపోయారు.పేరుకే 30 పడకల ఏరియా ఆస్పత్రి కానీ ఇక్కడ ఏమి ఉండవంటూ బాధితులు వాపోయారు.ఈ ఒక్క రోజే 16 కుక్కకాటు కేసులు నమోదు కాగా గత నెలలో 250 కుక్కకాటు కేసులు,ఈ నెలలో 15 రోజుల్లోనే 158 కేసులు నమోదైనట్టు పరిగి ప్రభుత్వ ఆస్పత్రి సిబ్బంది తెలిపారు.ఇన్ని కేసులు నమోదవుతున్న ఆస్పత్రిలో సరైన మందు లేకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వీధి కుక్కలను నివారించడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మున్సిపల్ కమీషనర్ ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో స్థానికులు నేరుగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌కు కాల్ చేయడంతో... కలెక్టర్ మున్సిపల్ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది.

## భారీ వర్షాల దృష్ట్యా విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలి

### ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్

**ఘట్కేసర్, ఆగస్ట్17 జనంసాక్షి :** యావత్ తెలంగాణలో ఆగస్టు 18, 19 తేదీల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ముందుజాగ్రత్త చర్యగా సెలవులు ప్రకటించాలని ప్రజా ధర్మ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు చుంచు కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాల కారణంగా విద్యార్థుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉంది. కాబట్టి విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి విద్యార్థుల భద్రత కోసం రెండు రోజులు (18,19) జిల్లాలో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించాలని" కోరారు.

## ఉప్పల్‌లో రోడ్డు వేయాలంటూ వినూత్న నిరసన




**ఉప్పల్ ఆగస్టు 17 (జనంసాక్షి):** ఉప్పల్ నుంచి బోడుప్పల్, పిర్జాధిగూడ ప్రధాన రహదారి అధ్వానంగా మారడంతో స్థానికులు వినూత్న నిరసన తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే బండారు లక్ష్మా రెడ్డిల ఫోటోలను నిర్మాణంలో పిల్లర్లకు కట్టి, "దయచేసి ఈ ఉప్పల్‌లో రోడ్డు వేయండి" అని బ్యానర్‌లో నిరసనను వ్యక్తం చేశారు. రోడ్డు పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## శంషాబాద్ రూరల్ పిఎస్‌లో మిస్సింగ్ కేసు



**రాజేంద్రనగర్, ఆగస్టు17 (జనంసాక్షి):** శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మిస్సింగ్ కేసు నమోదు అయింది. ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి ప్రకారం బొడ్డు రత్నం (48)భార్య మంజుల కుటుంబం ముచ్చింతల గ్రామంలో ఉంటున్నారు.ఈనెల 13న రత్నం తన బిడ్డ అత్తగారింటికి వెళ్లొస్తానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లి తిరిగి రాలేదు. తల్లి, కుమార్తెకు ఫోన్ చేయగా తండ్రి ఇంటికి రాలేదని చెప్పింది.అతని దగ్గర ఫోన్ లేకపో వడంతో చుట్టుపక్కల ఎంత వెతికిన ఆచూకీ లభించకపోవడంతో ఆదివారం శంషాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ అయిన వ్యక్తి ఎత్తు 5.5" అడుగులు, చామనఛాయ రంగు, తెలుపు రంగు చొక్కా, మెరూన్ రంగు లుంగీ ధరించి ఉన్నాడని, తెలుగు భాష మాట్లాడతారని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## గంజాయి మత్తులో యువకుడి హల్ చల్



**ఉప్పల్ ఆగస్టు 17 (జనంసాక్షి):** రామంతాపూర్‌లో శనివారం రాత్రి ఒక యువకుడు గంజాయి మత్తులో చాకుతో హల్ చల్ చేసాడు. వాహనదారు లను భయపె ట్టాడు. కొందరు స్థానికులు అతని వద్ద ఉన్న చాకు, కత్తెర తీసుకుని పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇంత జరుగుతున్న పోలీసులు పట్టించుకోలేదు స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేసారు.ఈ విషయం తెలుసు కున్నా పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గణేష్ మండపాల వద్ద జాగ్రత్తలు పాటించాలి

- షాబాద్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి





**షాబాద్, ఆగస్టు 17(జనంసాక్షి):** గణేష్ మండపాల వద్ద ఉత్సవ కమిటీ సభ్యులు తగిన జాగ్రత్తలు పాటించాలని షాబాద్ ఇన్స్పెక్టర్ కాంతారెడ్డి సూచించారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు వినాయక చవితి సందర్బంగా గణేష్ మండపాలు ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ... గణేష్ మండపాలు ఏర్పాటు చేసే సభ్యులు ముందుగా పోలీస్ స్టేషన్లో నమోదు చేసుకోవాలని సూచించారు. వివాదాస్పద ప్రదేశాల్లో వినాయకుడి మండపాలు ఏర్పాటు చేయకూడదని అన్నారు. మండపాలకు అవసరమైన విద్యుత్ ఏర్పాటుకు విద్యుత్ శాఖ నుంచి అనుమతులు తీసుకోవాలని అన్నారు. మండపాల వద్ద కమిటీ సభ్యులు పగటిపూట ఇద్దరు, రాత్రి సమయాల్లో నలుగురు వరకు కచ్చితంగా ఉండాలని అన్నారు. భారీ శబ్దాలతో ఎటువంటి సౌండ్ బాక్సులు పెట్టకూడదన్నారు. నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని ముందుగా తెలపాలన్నారు. గణనాథుని శోభాయాత్ర సాయంత్రంలోగా ముగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరుతూ, పోలీసు సిబ్బందికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సతీష్,,ఏఎస్సై రామ్ లాల్, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# సౌత్ స్వరూప్ నగర్ కాలనీలో పలు అభివృద్ధి పనులను

## పర్యవేక్షించిన రజిత పరమేశ్వర్ రెడ్డి

- సీసీ కెమెరాలు ప్రారంభం
- రూ.1కోటి 53లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం




**ఉప్పల్ ఆగస్టు 17 (జనంసాక్షి):** ఉప్పల్ డివిజన్‌లోని సౌత్ స్వరూప్ నగర్ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులను కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ మందముల రజితపరమేశ్వర్ రెడ్డి పర్యవేక్షించారు. సౌత్ స్వరూప్ నగర్ కాలనీలో ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న సీసీ రోడ్ల నిర్మాణానికి రజితపరమేశ్వర్ రెడ్డి రూ.కోటి 53లక్షల నిధులను మంజూరు చేయించారు .96 లక్షల తో స్ట్రోమ్ వాటర్ డ్రైన్ వరద సమస్య ముప్పు నుంచి తప్పించేందుకు కాలనీలోని వరదను ఇరిగేషన్ నాలా వైపు పంపేందుకు కాలనీలోని వరద సమస్య పరిష్కరించేందుకు అతిత్వరలోనే పనులు చేపటనున్నట్లుగా ఈ సందర్భంగా రజితపరమేశ్వర్ రెడ్డి తెలిపారు. అదే విధంగా ఉప్పల్ డివిజన్‌లోని సౌత్ స్వరూప్ నగర్ కాలనీలో సీసీ కెమెరాలను కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు.నేర నియంత్రణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి తెలిపారు.అదివారం కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని తెలిపారు. కీలకమైన కేసుల చేధనలో సీసీ కెమెరాల పాత్ర గణనీయంగా ఉందన్నారు. ఇటీవల కాలంలో సీసీ కెమెరాల వినియోగం భారీగా పెరిగిందన్నారు. సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి,ఇన్ స్పెక్టర్ భాస్కర్ ,ఎస్.ఐ చిరంజీవి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .అదే విధంగా ఈ కాలనీ అధ్యక్షులు గజ్జల వెంకటరెడ్డి ,రమణయ్య,జాల శ్రీను ప్రతాప్ రెడ్డి,బకారం లక్ష్మణ్,లుకాస్,సల్ల ప్రభాకర్ రెడ్డి ,దేవి రెడ్డి,బాసి రెడ్డి,నర్సీ రెడ్డి,తిరుమల్ రెడ్డి,నారాయణతో పాల్గొన్నారు.

# 19న వికారాబాద్‌కు బిజెపి అధ్యక్షులు రామచందర్ రావు రాక

- 20 నెలల 10 రోజుల కాంగ్రెస్ పాలనలో జిల్లాకు చేసిందేమిటి
- ప్రశ్నించాల్సిన ప్రధాన ప్రతిపక్ష నాయకులు ఫామ్ హౌస్ లో పడుకున్నారా
- మీడియా సమావేశంలో బిజెపి కోఆర్డినేటర్ వడ్ల నందు



**వికారాబాద్ ఆగస్టు 17, (జనంసాక్షి):** వికారాబాద్ పట్టణంలో ఆదివారం నాడు భారతీయ జనతా పార్టీ నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వికారాబాద్ నియోజకవర్గ బిజెపి పార్టీ కోఆర్డినేటర్ వడ్ల నందు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలల పది రోజులు గడుస్తుందని ఇన్ని రోజుల్లో వికారాబాద్ జిల్లాకు ఎన్ని నిధులు తెచ్చారు జరిగిన అభివృద్ధి ఏదని ప్రశ్నించారు, ప్రజా సమస్యలపై ప్రశ్నించాల్సిన ప్రధాన ప్రతిపక్ష నాయకులు ఫామ్ హౌస్‌ల్లో పడుకున్నారా అన్నారు, భారీగా కురిసిన వర్షాలకు జిల్లాలో పంట నష్టం తీవ్రంగా జరిగిందని ఇప్పటివరకు ఏ ఒక్క ప్రజా ప్రతినిధి గాని అధికారి గాని పంట పొలాలను చూసిన దాఖలాలు లేవని వర్షాలకు దెబ్బతిన్న పంటలను వెంటనే పరిశీలించి రైతులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వాలన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను కచ్చితంగా అమలు చేయాలని పింఛన్లు పెంచి నూతన పింఛన్లు ఇవ్వాలన్నారు, 19న వికారాబాద్ కు బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు వస్తున్నారని ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారిచ్చే దిశ నిర్దేశంతో జిల్లాలో జరగబోయే స్థానిక సంస్థల్లో బిజెపి పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకునేల కార్యచరణ రూపొందించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివరాజ్, రమేష్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు విజయ భాస్కర్ రెడ్డి, రామచందర్, కృష్ణ ముదిరాజ్, సీనియర్ నాయకులు పందుగౌడ్, కేపీ రాజు, ఉపాధ్యక్షులు రాజేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అనిల్ పాల్గొన్నారు.

## వినాయక ఉత్సవాలు సామరస్యంగా జరుపు కోవాలి

- పేట్ బషీరాబాద్ సీఐ విజయ వర్ధన్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** దేవరయాంజాల్ లో శ్రీ సీతారామ స్వామి దేవస్థానం వద్ద త్వరలో వినాయక చవితి సందర్భంగా దేవరయాంజాల్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయకుల నిర్వాహణ కొరకు సమావేశం పోలీసులు నిర్వహించారు. ఈ సమావేశానికి పేట్ బషీరాబాద్ పోలిస్ స్టేషన్ సీఐ విజయ వర్ధన్ ,ఎస్సై సురేందర్ రెడ్డి విచ్చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టిఏ మెంబర్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మున్సిపల్ బిజెపి అధ్యక్షులు పట్నం నర్సింహా రెడ్డి,మాజీ కౌన్సిలర్ పచ్చిమాడ్ల నర్సింగ్ రావు గౌడ్, రామాలయం ధర్మకర్తలు గుడిసేని హరి కృష్ణ,తూంకుంట జగదీష్ గౌడ్,మాజీ ప్రజాప్రతి నిధులు,వివిధ పార్టీల నాయకులు,అన్ని యూత్‌ల సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఐ విజయ వర్ధన్ మాట్లాడుతూ.. 1894లో బాల గంగాధర్ తిలక్ గణేశుని గృహ పూజను ఒక గొప్ప ప్రజా కార్యక్రమంగా సార్వజనిక్ గణేశోత్సవం ప్రారంభించారని ఆరోజులలో ఈ వేడుకలలో ఊరేగింపులు,సంగీతం మరియు ఆహారం ఉండేవి. వృత్తి వారీగా చందాల ద్వారా అవి నిర్వహించ బడ్డాయి.ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంగా ఉండాలనే ఆలోచనతో ఈ గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభించారని గుర్తుచేశారు.అన్ని యూత్‌ల సభ్యులు భక్తి బావంతో గణేష్ నవరాత్రి ఉత్స వాలు జరుపుకోని సామరస్యంగా ఏటువంటి గోడవలు లేకుండా 11 రోజుల వరకు నిమర్జ నోత్సవాలు చేయ్యాలని సూచించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**నిజాంపేట్ ఆగస్టు 17 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు, వివిధ కాలనీల సభ్యులు, ఆదివారం మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంబీపూర్ రాజును కలిసి తమ సమస్యలను విన్నవించారు . ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అనంతరం సూరారం 129 డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ పుప్పల భాస్కర్ పుట్టిన రోజు సందర్భంగా ఎమెల్సీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు ఆయనను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## బివిఆర్ఐటి మహిళ ఇంజనీరింగ్ కళాశాలలో

# ఘనంగా 10వ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**నిజాంపేట్ ఆగస్టు 17(జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజక వర్గం బాచుపల్లి బివిఆర్ఐటి మహిళా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం 10 వ పట్టభద్రుల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ వి .బాలకృష్ణ రెడ్డి, శ్రీ విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె.వి కృష్ణరాజు, వేదిక్ లో రిక్రూట్మెంట్ అండ్ అక్రిడిటేషన్ డైరెక్టర్ డాక్టర్ బి . రవీంద్ర బాబు . కళాశాల ప్రిన్సిపల్ కె .వి.ఎన్ సునీత. అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ బాలకృష్ణారెడ్డి విద్యార్థినీలను ఉద్దేశించి మాట్లాడుతూ రతన్ టాటా మాటలు స్మరించారు ఒక నిమిషం మీ జీవితాన్ని మార్చకపోవచ్చు కానీ ఆ నిమిషాన్ని మీరు ఎలా వినియోగిస్తారో అది మాత్రం మీ జీవితాన్ని మార్చగలదని, విద్య అనేది కేవలం డిగ్రీ సాధనకే పరిమితం కాకుండా ఆలోచన సమాజానికి సేవచేయడమే కాకుండా దృక్పథాన్ని కూడా పెంపొందించగలదన్నారు. కేవీ విష్ణు రాజు విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ పట్టా అనేది అంతిమ గమ్యం కాదని ఇది కొత్త ప్రయోగానికి ఆరంభమని మీరు నేర్చుకున్న జ్ఞానాన్ని సమాజం కోసం వినియోగించాలని తెలిపారు. డాక్టర్ బి నరేంద్ర బాబు మాట్లాడుతూ ఇప్పటి ప్రపంచం వేగంగా మారుతుందని, నేర్చుకోవడం ఎప్పుడు వాడకూడదని తెలిపారు. ఉద్యోగ మార్కెట్‌లో సాంకేతిక పరిజ్ఞానం తో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు కూడా అవసర మని తెలిపారు. అనంతరం కార్యక్రమాల విభాగాల వారిగా మొత్తం 573 మంది విద్యార్థినిలకు పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో విజయవంతం చేశారు.

## సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ జయంతి వేడుకలలో పాల్గొన్న

- మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 17 (జనంసాక్షి):** సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ గాజుల రామారం డివిజన్ దేవేందర్ నగర్ లో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేవేందర్ నగర్ గౌడ సంఘం సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగులుల దౌర్జన్యాన్ని ఎదిరించి రాజ్యాధి కారం దక్కించుకున్న వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. బహుజన ఆత్మ గౌరవానికి, ధీరత్వానికి ప్రతీకగా సర్దార్ సర్వాయి పాపన్న మహారాజ్ నిలుస్తాడ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముద్దాపురం మదన్ గౌడ్, దేవేందర్ నగర్ గౌడ సంఘం అధ్యక్షులు గోపాల్ గౌడ్, ఉపాధ్యక్షులు వెండి రవి, ప్రధాన కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్ గౌడ్, కోశాధికారి రవికుమార్ గౌడ్, సంయుక్త కార్యదర్శి సత్య ప్రకాష్ గౌడ్, అల్వాల్ ఉపేందర్ గౌడ్, సభ్యులు రమేష్ గౌడ్, శివరాజ్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మారెడ్డి పాలెం కాలనీలో

# ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు



**అబ్దుల్లాపూర్మెట్, ఆగస్టు 17 (జనంసాక్షి):** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని లక్ష్మారెడ్డి పాలెం కాలనీలో పోచమ్మ తల్లి దేవాలయం మూడో వార్షికోత్సవం బోనాల పండుగ వేడుకలు ఆదివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు.ఈ సం దర్భంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మ వారికి బోనాలు సమర్పించి, మొక్కు లు చెల్లించారు. శ్రావణమాసంలో కోరిన కోరికలు తీర్చాలని, ప్రజలందరూ సుఖ సం తోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పోచమ్మ తల్లి ఆశీర్వదించాలని భక్తులు ఆకా ంక్షించారు. కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గోవిందరెడ్డి, గౌర వాధ్యక్షులు బాబురావు, ఉపాధ్యక్షులు ఉయ్యాల శివగౌడ్, ప్రధాన కార్యదర్శి మజీద్ బాబా, కార్యదర్శులు వినోద్ రాజు, సంపత్, కోశాధికారి రవీందర్, సభ్యులు శ్రీనాథ్ రెడ్డి, అంజయ్య, సత్తయ్య, విజయ్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.


## అంగరంగ వైభవంగా పోచమ్మ తల్లి పునః ప్రతిష్ట మహోత్సవ వేడుకలు



**యాచారం, ఆగస్టు 17(జనంసాక్షి):** యాచారం మండలం గడ్డమల్లయ్యగూడ గ్రామంలో పోచమ్మ అమ్మవారి పునః ప్రతిష్ట మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. టి పిసిసి కార్యదర్శి కొత్త కూర్మ శివకుమార్ మంగమ్మ, దంపతులు,బీఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి బిజెపి నాయకులు నోముల దయానంద్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ యార వెంకటేష్ వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఈ నెల 19న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు యన్.రామచంద్ర రావు రాక.

- బీజేపీరాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేశ్ కుమార్



**తాండూరు అగస్టు 17(జనంసాక్షి):** ఈ నెల 19న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు యన్.రామచంద్రరావు వికారాబాద్‌కు రానున్నట్లు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేశ్ కుమార్ తెలిపారు. ఆదివారం ఓప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేశ్ కుమార్ మాట్లాడుతూ.భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు యన్. రామచంద్ర రావు రాష్ట్ర అధ్య క్షులుగా నియమితులైన తర్వాత మొదటిసారి వికారాబాద్‌కు విచ్చే స్తున్న ఈ సందర్భంగా, పార్టీ తరపున నిర్వహించబడుతున్న విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం వికారాబాద్‌లోని తేజా ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అన్ని మండలాల కార్యకర్తలు, బీజేపీ అభిమానులు విస్తృత స్థాయిలో పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## ఉచిత కంటి పరీక్షల శిబిరం

**అల్వాల్, ఆగస్టు 17(జనంసాక్షి):** అల్వాల్ డివిజన్ -134లోని వెంకటాపురం కొత్తబస్తీలో హైలాండ్ కంటి ఆసుపత్రి సహకారంతో ఆదివారం ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. స్థానికు ల కు నిర్ధారణ పరీక్షలు, ప్రాథమిక చికిత్సలు ఉచితంగా అంద జేశారు. ఈ సందర్భంగా బస్తీ వాసులకు అండగా నిలిచి, అవస రమైన సహాయం అందించాలని స్థానిక కార్పొరేటర్ కోరారు. కార్యక్రమంలో లింగారెడ్డి, ప్రేమ్ కుమార్, అరుణ్, సాజిద్ పాల్గొన్నారు.

## హత్యకు కారకులైన వారిని సత్వరమే అరెస్టు చేయాలి

- బైండ్ల అక్కుల పోరాట సమితి అధ్యక్షులు నందిగా వెంకటేష్



**యాచారం, ఆగస్టు 17(జనంసాక్షి):** యాచారం మండలం గునుగల్ గ్రామం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద గత నెల హత్యకు గురైన మహిళ`కు న్యాయం చేయాలని బైండ్ల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నందిగామ వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హత్యకు కారకులై నని సత్వరమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసును స్థానిక పోలీసు ఉన్నతాధికారుల నుండి తప్పించి సిట్ దర్యాప్తు చేయించాలని హత్యకు గురైన మహిళ గతంలో తన భర్త కానిస్టేబుల్ వేధం పులు , అక్రమ సంబంధం పై పలుసార్లు తన గోడును ఉన్నతాధికారులకు వెళ్లబోసుకున్న న్యాయం చేయలేకపోయారని ఆవేదన వ్యక్తం చేసారు. హత్యకు సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని కేసులు నమోదు చేసి శిక్షించాలని కోరారు.

## చిట్టిగిద్ద గ్రామ అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం

- మాజీ ఉప సర్పంచ్ ఎర్వ శ్రీహరి



**వికారాబాద్ ఆగస్టు 17, (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ మండల పరిధిలోని చిట్టిగిద్ద పంచాయతీ సెక్రటరీ కి ఎల్.ఇడి లైట్స్ అందచేసిన మాజీ ఉప సర్పంచ్ ఎర్వ శ్రీహరి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి ఇక మీదట ఎలాంటి అవసరాలు ఉన్నా తన వంతు కృషి చేస్తానని, త్వరలో గ్రామానికి కావలసిన కనీస వసతుల పైన దృష్టి పెట్టి తన వంతుగా చిట్టిగిద్ద గ్రామ పంచాయతీకి ప్రణాళిక ప్రకారం అన్ని సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి.ఆనందం జి.శ్రీనివాస్, డి సుధాకర్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

## పయనీర్ ఎస్టేట్స్ ప్రవేశద్వారం వద్ద సమస్యలను పరిష్కరించండి

**రాజేంద్రనగర్,ఆగస్టు17(జనంసాక్షి):** మణికొండ మున్సిపాలిటీలోని పయనీర్ ఎస్టేట్ ప్రవేశద్వారం ఎదుట స్ట్రీట్ లైట్లు, స్పీడ్ బ్రేకింగ్ మార్క్ వేయకపోవడంతో నిత్య ప్రమాదాలు జరగడంపై అధికారులు ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలనిది సిటిజన్ కౌన్సిల్ సభ్యులు పేర్కొన్నారు. శనివారం రాత్రి పయనీర్ ఎస్టేట్స్ ప్రధాన ద్వారం ఎదుట అంధకారం తో స్థానిక కాలనీ వాసుడు డ్రైవింగ్ చేస్తూ ప్రమాదానికి గురై ప్రాణపాయం తప్పిందని కాలనీ వాసుల ఆగ్రహం వ్యక్తం చేశారు. 2024 ఏప్రిల్ నెలలోనే పయనీర్ ఎస్టేట్ ప్రవేశద్వారం వద్ద ఈ సమస్యపై అధికారుల దృష్టికి తీసుకువచ్చినా, అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి, వద్ద స్ట్రీట్ లైట్లు స్పీడ్ బ్రేకింగ్ మార్క్ వేయాలని కోరారు.

## తల్లి తండ్రులకు ఆయుష్మ పూజ, తులాభారం



**తాండూరు అగస్టు 17(జనంసాక్షి):** కని పెంచి, పోషించి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులకు ఆయుష్మ పూజ, తులాభారం నిర్వహించి తల్లిదండ్రుల పై గౌరవాన్ని చాటుకున్నారు. ఆదివారం తాండూరు మండలం చెంగోల్ గ్రామానికి చెందిన గౌడి శ్రీనివాస్, గౌడి వెంకటేశం, గౌడి సత్యం, గౌడి విష్ణు 4గురు కుమారులు తమకు జన్మనిచ్చిన 88 సంవత్సరాల తల్లితండ్రులు గౌడి ఎల్లయ్య గౌడి సత్యమ్మ లకు ఆయుష్మ పూజ, తులాభారం కార్య క్రమాన్ని ఘనంగా నిర్వహించారు.దీంతో ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారని పలువురు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. తల్లిదండ్రులు దైవంతో సమానమని కుమారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, పట్టణ ప్రముఖులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.